మరోసారి గెలిపించి ఆశీర్వదించండి

క్లుప్తంగా

కనుల పండువగా రథోత్సవం



స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్‌: శ్రీఆదికేశవ ఎంబేరు మనార్‌ స్వామివారి వర్ష తిరునక్షత్ర ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి నరసాపురం పట్టణంలో రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకు వచ్చి రథంలో ఉంచారు. ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చే కార్యక్రమంలో స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు, అధ్యాపకస్వామి ముదుంబై మోహన నర్సింహాచార్యులు అర్చక స్వాములు సుదర్శనం శేషాచార్యులు, పెద్దింటి మోహన రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రథోత్సవాన్ని ఆలయ ఫైండర్‌ట్రస్టీ పుప్పాల ఆదినారాయణ, పుప్పాల వెంకట కృష్ణారావుల కుటుంబ సభ్యులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని ముందుకు లాగేందుకు పోటీపడ్డారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి చాగంటి సురేష్‌ ఫౌండర్‌ ట్రస్టీల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

మార్కెట్‌ ఏరియాలో ముదునూరి విస్తృత ప్రచారం



యువకుడిని ఓటు అడుగుతున్న ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం మార్కెట్‌లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ చీఫ్‌విప్‌ ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం మార్కెట్‌లో ముదునూరి ర్యాలీలో పాల్గొన్న యువత

నరసాపురం: ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు శనివారం నరసాపురం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్‌ ముదునూరి నరసాపురం: ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. చివరిరోజు శనివారం నరసాపురం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్‌విప్‌ ముదునూరి ప్రసాదరాజు పట్టణంలోని మార్కెట్‌ ప్రాంతంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వ్యాపార సముదాయాలు, దుకాణాలు, హోటల్స్‌ వద్ద వ్యాపారులను కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. మీ ఆశీర్వాదంతో మరోసారి గెలిపించి అసెంబ్లీకి పంపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాలంటే మళ్లీ వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. నరసాపురం నియోజకవర్గంలో బీజాలు పడ్డ అభివృద్ధి ప్రాజెక్టులు నిలిచిపోకూడదంటే మళ్లీ వైఎస్సార్‌ సీపీ అధికారంలో ఉండాలన్నారు. నరసాపురాన్ని అగ్రభాగాన నలిపే బాధ్యత తనదని చెప్పారు. వశిష్ట వంతెన నిర్మాణం మళ్లీ వైఎస్సార్‌ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ బర్రి శ్రీవెంకటరమణ, పార్టీ కేంద్రపాలకమండలి సభ్యుడు పీడీ రాజు, డీసీఎంఎస్‌ చైర్మన్‌ వేంద్ర వెంకటస్వామి, మత్స్యకార కార్పొరేషన్‌ చైర్మన్‌ తిరుమాని నాగరాజు, మత్స్యకార సొసైటీసంఘం జిల్లా అధ్యక్షుడు అంద్రాజు చల్లారావు. సీనియర్‌ నేతలు షేక్‌ బులిమస్తాన్‌, పప్పుల రామారావు, వైకేఎస్‌, కామన బుజ్జి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ బందన పూర్ణచంద్రరావు, వీవర్స కార్పొరేషన్‌ డైరెక్టర్‌ మావూరి సత్యనారాయణ, అడిదల శరత్‌, చదలవాడ మెర్లిన్‌, బుడితి సుమన్‌, మల్లాడి బుజ్జి, రూబెన్‌, ముసూడి రత్నం, కౌన్సిలర్లు కావలి నాని, బొంతు రాజశేఖర్‌, పతివాడ మార్కెండేయులు, ద్వారా ప్రసాద్‌, గోరు సత్తిబాబు, జిల్లెళ్ల దిలీప్‌, వంగా కన్నా, సిర్రా కాంతమ్మ, అడిదల శ్యామల, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు బూసరపు జయ, దొంగ మురళి, ఆటోతు అర్చన్‌ తదితరులు పాల్గొన్నారు.



మొగల్తూరులో పాదయాత్ర చేస్తున్న ముదునూరి శ్రీకృష్ణంరాజు, అన్విరన్న

సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండాలి

మొగల్తూరు: రాష్ట్రంలో సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. శనివారం వైఎస్సార్‌ సీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు, పార్లమెంట్‌ అభ్యర్థి గూడూరి ఉమాబాల తరపున వారి కుటుంబ సభ్యులు, బంధువులు, నాయకులు స్థానిక లాకు వద్ద నుంచి బయలుదేరి పెద్దమిల్లు, దేవి జానకీ థియేటర్‌, మసీద్‌ సెంటర్‌, గాంధీ బొమ్మల సెంటర్‌ మీదుగా పాతకాలువ వరకు పాదయాత్ర చేశారు. రోడ్డుకిరువైపులా ఉన్న స్థానికులను అసెంబ్లీ ఓటుతో పాటు, పార్లమెంటు ఓటు ఫ్యాన్‌ గుర్తుపై వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో ముదునూరి ప్రసాదరాజు కుమారుడు శ్రీకృష్ణంరాజు, అల్లుడు డాక్టర్‌ అనిర్వన్న, నాయకులు గుబ్బల నారాయణమూర్తి, కుక్కల కృష్ణమోహన్‌,కడలి మాణిక్యాలరావు, కొల్లాబత్తుల రవికుమార కోడెల్లి వెంకట్రావు, షైలేంద్రసింగ్‌ జక్కంశెట్టి రాంబాబు,వేగి బాబి, కోనాల ప్రసాద్‌, పడవల సత్యనారాయణ, చినిమిల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులను కలిసిన ఎంపీ అభ్యర్థి ఉమాబాల



పాలకొల్లులో న్యాయవాదులతో ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

పాలకొల్లు అర్బన్‌: వైఎస్సార్‌ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల శనివారం పాలకొల్లులోని బార్‌ అసోసియేషన్‌ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్‌ సీపీలో చురుగ్గా పనిచేయడంతో పాటు న్యాయవాదిగా తనను గుర్తించి సీఎం జగన్‌ నరసాపురం పార్లమెంట్‌ సీటు కేటాయించారని ఉమాబాల న్యాయవాదులకు వివరించారు. న్యాయవాదులంతా తనకు మద్దతిచ్చి గెలిపించాలని ఉమాబాల కోరారు. న్యాయవాదులు ఆర్‌వీ సూర్యనారాయణ, బి.సుందరరామమూర్తి, పిట్టా రాజ్‌కుమార్‌, ముమ్మిడివరపు ఆంజనేయులు, బి.శ్రీనివాసరావు, చెల్లెం యేసురత్నం, దొంగ సుబ్రహ్మణ్యం, ఆర్‌.దేవరాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఏటిగట్టు..నిలిచేటట్టు

- గోదావరి ఏటిగట్టుకు శాశ్వత పటిష్టత
- రూ.27 కోట్లతో పనులు
- వరద పెరిగినా భయం లేకుండా పనుల పూర్తి



రూ 26.32 కోట్లతో నరసాపురంలో గోదావరి ఏటిగట్టు శాశ్వత పటిష్ట పనులు దాదాపుగా పూర్తి చేసిన దృశ్యం

నరసాపురం: నరసాపురం పట్టణం గోదావరి గట్టు పొడవునా బలహీనంగా ఉన్న ఏటిగట్టును శాశ్వతంగా పటిష్టం చేసే పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి పనులు దాదాపుగా పూర్తి చేసింది. ఏటిగట్టు శాశ్వత రక్షణకు ప్రభుత్వం ముందుగా రూ.26.32 కోట్లు మంజూరు చేయడంతో గత ఏడాది పనులు మొదలు పెట్టారు. 2023 ఆగస్టులో వరదల కారణంగా గోదావరి పరీవాహక ప్రాంతాల వారు ముంపు భయంతో ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన విపత్తుల నివారణ నిధులు నుంచి రూ.56.60 లక్షలు నిధులు మంజూరు చేయడంతో పట్టణంలోని గోదావరి గట్టు పొన్నపల్లి వద్ద పనులు మొదలు పెట్టి దాదాపు పూర్తి చేశారు. అయితే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వ చీఫ్‌ విప్‌ ముదునూరి ప్రసాదరాజు ప్రయత్నం చేసి సమస్యను ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే నిధులు మంజూరు చేశారు. రూ.26.32 కోట్లు మంజూరు చేస్తూ జీఓ. 2085 విడుదల చేశారు. పనులు వెంటనే ప్రారంభించి 80 శాతం పనులు పూర్తి చేశారు.

వర్షాకాలం వచ్చిందంటే భయంభయంగా

గోదావరి గట్టు పొడవునా ఉన్న గ్రామాలు, పట్టణ వాసులు వర్షాకాలం వస్తుందంటే ముంపుభయంతో ప్రజలు కాలం గడపాల్సిన పరిస్థితి. 2023 జూలై, ఆగస్టు నెలల్లో రెండుసార్లు విరుచుకుపడ్డ గోదావరి వరదైతే మరీ ప్రజలను భయపెట్టింది. గత టీడీపీ పాలకులు ఏళ్ల తరబడి ఉన్న సమస్యను పట్టించుకున్న పాపానపోలేదు. వైఎస్సార్‌హయంలో జరిగిన డెల్టా ఆధునీకీకరణ పనులతో సమస్య కొంతవరకూ తీరింది. అయితే మళ్లీ అధికారంలోకి వచ్చిన టీడీపీ షరామామూలుగా పట్టించుకోలేదు. వరదల సమయంలో పట్టణ పరిధిలోని గోదావరి పొడవునా పల్లపుప్రాంతాలు నీటమునుగుతాయి. ప్రతీఏటా ఆగస్టు నెలలో అధిక వర్షాలు, వరదల ముప్పు ఇక్కడ ఉంటుంది. దీంతో మళ్లీ అలాంటి పరిస్థితి ఏర్పడకుండా ఇప్పుడు శాశ్వత రక్షణ చర్యలు చేపట్టారు..ఇక వరద ముంపు భయానికి ఈ ప్రాంతంలో చెక్‌ పడింది. .

400 మీటర్ల మేర కాంక్రీట్‌వాల్‌

పొన్నపల్లి ఏటిగట్టు పొడవునా వలంధర్‌రేవు వరకూ 400 మీటర్లు మేర గట్టును పటిష్టం చేస్తున్నారు. ప్లస్‌ 1, ప్లస్‌ 4 పద్ధతిలో కాంక్రీట్‌వాల్‌ నిర్మిస్తున్నారు. అలాగే గోదావరి పొడవునా స్లూయిస్‌ మరమ్మతులకు రూ.8.65 కోట్లు మంజూరు అయ్యాయి. దర్బరేవు, చిట్టవరం, గొంది స్లూయిజ్‌లు, ఈ ప్రాంతాల్లో పాడైన లాకులు మరమ్మతులు కూడా చేపట్టనున్నారు. అలాగే 5 తూములు, ఇసుకర్యాంపు వద్ద లాకులు పటిష్టత, స్లూయిజ్‌ల గేట్లు మరమ్మతులకు రూ.45 కోట్లతో గత ఏడాదే ప్రతిపాదనలు తయారు చేశారు.

ప్రతిపక్షాల అనవసర రాద్ధాంతం

ఏటిగట్టు పనులు ఇంకా పూర్తి కాకుండా ఏటిగట్టు కుంగుతుందంటూ ప్రతిపక్షాలు ఈ ఏడాదిలో అనేకసార్లు అనవసర రాద్ధాంతం చేశాయి. పనులు జరుగుతుండగా గట్టు కుంగడం సహసజమని, అలా జరిగితేనే పనులు మరింత పటిష్టంగా ఉంటాయని పనులు పరిశీలించన నిపుణులు తేల్చిచెప్పడంతో ప్రతిపక్షాలు నోళ్ల మూశాయి.

ఇక ముంపు భయం ఉండదు



ప్రతి ఏటా జూలై, ఆగస్ట్‌ నెలల్లో వర్షాలు పడితే బలహీనంగా ఉన్న ఏటిగట్టు ప్రాంత వాసులు భయపడుతున్నారు. గోదావరి నీటిపట్టం పెరిగే వరదభయంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మొదటిలో ఏటిగట్టును తాత్కాలికంగా మరమ్మతులు చేశాం. మళ్లీ రూ రూ.26.32 కోట్లుతో శాశ్వంగా పటిష్టం చేశాం. మొత్తంగా సుమారు రూ.30 కోట్లు ప్రభుత్వం ఏటిగట్టు పటిష్టతకు ఖర్చు పెడుతుంది.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్‌ విప్‌

సంక్షేమాన్ని అందించే ఏకైక నాయకుడు జగనన్న



కేపీ పాలెం నార్త్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఏఎంసీ మాజీ చైర్మన్‌ రవికుమార్‌, వలంటీర్లు

మొగల్తూరు: ప్రజలందరికీ సంక్షేమ ఫలాలను అందించే ఏకైక నాయకుడు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని, అలాంటి నాయకుడిని మరోసారి అధికారంలోకి తెచ్చుకునేందుకు మనమంతా ఫ్యాన్‌ గుర్తుకే ఓట్లు వేయాలని ఏఎంసీ మాజీ చైర్మన కొల్లాబత్తుల రవికుమార్‌ కోరారు. వైఎస్సార్‌ సీపీ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు, వలంటీర్లు శనివారం కేపీ పాలెం నార్త్‌ గ్రామంలో ఇంటింటి ప్రచారం నర్వహించారు. రాబోయే రోజుల్లో మనకు మరిన్ని సంక్షేమ పథలు అందాలంటే మీకున్న రెండు ఓట్లలో ఒక ఓటును అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుకు, మరో ఓటును పార్లమెంట్‌ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బ్యాలెట్‌ పేపర్లపై అవగాహన కల్పించారు.

జగనన్నను మళ్లీ సీఎం చేద్దాం



కొత్తనవరసపురం ఎస్టీ కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఏడుకొండలు.

నరసాపురం రూరల్‌ : ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించడం ద్వారా వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎం చేయాలని యానాది గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మేకల ఏడుకొండలు పిలుపునిచ్చారు. శనివారం నరసాపురం మండలం కొత్త నవరసపురం, అర్బన్‌లోని యానాది కాలనీలను ఆయన సందర్శించి జగన్‌ సర్కారులో యానాది కులస్తులకు జరిగిన మేలును వివరిస్తూ మాట్లాడారు. విద్య, ఉపాధి సంక్షేమ కార్యక్రమాల అమలులో జగన్‌ ప్రభుత్వం ముందు ఉందన్నారు. నరసాపురం ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ముదునూరి ప్రసాదరాజు, గూడూరి ఉమాబాలలకు ఫ్యాన్‌ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌ సీపీ లీగల్‌ సెల్‌ నాయకుల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌ సీపీ లీగల్‌ సెల్‌ నాయకులు

పాలకొల్లు సెంట్రల్‌: నియోజకవర్గ వైఎస్సార్‌ సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి), గూడూరి ఉమాబాలలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ జిల్లా వైఎస్సార్‌ సీపీ లీగల్‌ సెల్‌ ప్రెసిడెంట్‌ బడుగు అశోక్‌ బాబు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పాలకొల్లు మండలంలోని ఉల్లంపర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అశోక్‌బాబు మాట్లాడుతూ జగన్‌ మోహన్‌ రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ప్రతి పేదవాడికీ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా మళ్లీ జగన్‌మోహన్‌ రెడ్డి అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్‌ పిట్టా రాజ్‌కుమార్‌, వైఎస్సార్‌ సీపీ నాయకులు రావాడ సతీష్‌, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలి

భీమవరం(ప్రకాశం చౌక్‌): కలెక్టరేట్‌ వీడియో కాన్ఫరెన్స్‌ హాల్‌ నందు నరసాపురం పార్లమెంటు నియోజవర్గానికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి వ్యయాల రిజిస్టర్లను నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్‌ శుక్లా శనివారం క్షుణంగా పరిశీలన చేసి, పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధలను అనుసరించి అభ్యర్థుల పార్టీ ప్రచారాల ఖర్చులు ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్‌ కోడ్‌ ఆఫ్‌ కండక్ట్‌ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలని అన్నారు.



లక్ష్మణేశ్వరంలో ఈవీఎం వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు



ఎల్బీచర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు



పరసావారిమెరకలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఊరూరా ఉత్సాహంగా ప్రచారం

నరసాపురం రూరల్‌: వైఎస్సార్‌సీపీ విజయాన్ని కాంక్షిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలు బూత్‌ లెవెల్‌లో ఇంటింటికీ తిరుగుతూఈవీఎం నమూనా, బ్యాలెట్‌ నమూనాలను ఓటర్లకు చూపుతూ ఫ్యాన్‌ గుర్తుకు ఓటు ఎలా వేయాలో వివరించారు. ప్రతి ఓటరూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సంబంధించి రెండు ఓట్లు వేయాల్సి ఉంటుందని వాటిని పోలింగ్‌ బూత్‌లకు వెళ్లాక ఎలా వినియోగించుకోవాలో వివరించే కార్యక్రమాన్ని శనివారం మండలంలోని పరసావారి మెరక, లక్ష్మణేశ్వరం, చిట్టవరం, ఎల్బీచర్ల తదితర గ్రామాల్లో వార్డుల వారీగా నిర్వహించారు. వైఎస్సార్‌ సీపీ గెలుకోసం కార్యకర్తలు నాయకులు అంతా వాడవాడలా గడపగడపకూ తిరుగుతూ పార్టీ ఓటర్లను ఓటు హక్కు వినియోగించుకుని వైఎస్సార్‌సీపీని మరోమారు అధికారంలోకి తీసుకురావడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు.

పేదలంటే చంద్రబాబుకు కడుపుమంట

పాలకొల్లు అర్బన్‌: పేదలంటే చంద్రబాబుకి కడుపుమంటని, అందుకే వైఎస్సార్‌ చేయూత, రైతుల ఇన్‌పుట్‌ సబ్సిడీ, విద్యాదీవెన సొమ్ములు వారి ఖాతాల్లో జమకాకుండా అడ్డుకుంటున్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్‌ కమిటీ సభ్యులు డా.చీకటిమిల్లి మంగరాజు విమర్శించారు. పాలకొల్లు హౌసింగ్‌ బోర్డులో గల మాలమహానాడు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిధులు లబ్దిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా బటన్‌లు నొక్కితే హైకోర్టులో కేసు వేసి నిలుపుదల చేశారని మండిపడ్డారు. ఈ ఎన్నికల తరువాత టీడీపీ, జనసేన పార్టీలు ఖాళీ అయిపోతాయని మంగరాజు జోష్యం చెప్పారు.

పోలింగ్‌ స్టేషన్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



నెగ్గిపూడిలో శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన దృశ్యం

పెనుమంత్ర: ఈనెల 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి పెనుమంత్ర మండలంలో అన్ని గ్రామాల్లో పోలింగ్‌ బూత్‌లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఏఆర్‌ఓ, తహసీల్దార్‌ కోట లక్ష్మీకల్యాణి తెలిపారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గానూ 53 పోలింగ్‌ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో 48,494 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనుండగా అందులో 24,851 మంది మహిళలు, 23,643 మంది పురుషులు ఉన్నారు. మండలంలోని చిన్నపాటి గ్రామమైన కొయ్యేటిపాడులో ఒక పోలింగ్‌ బూత్‌ ఏర్పాటు చేయగా, అతిపెద్ద గ్రామమైన పెనుమంత్రలో 7, మార్టేరులో 6, నెగ్గిపూడిలో 5, పొలమూరులో 5, మాముడూరులో 4 పోలింగ్‌ బూత్‌లు ఏర్పాటు చేశారు. మిగిలిన గ్రామాలలో రెండునుంచి మూడు పోలింగ్‌ బూత్‌లు ఉన్నాయి. గతంలో శిథిలావస్థకు చేరిన ఈపోలింగ్‌ బూత్‌లు జగనన్న ప్రభుత్వం వచ్చాక నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలు అన్నింటిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో ఎన్నికల సందర్భంగా ఈ పోలింగ్‌ బూత్‌ల వద్ద ప్రశాంత వాతావరణంలో సర్వాంగ సుందరంగా దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రతి గ్రామంలో పోలింగ్‌ బూత్‌ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

క్లుప్తంగా

పేదలకు మేలు చేసేది సీఎం జగన్ ప్రభుత్వమే



ఉల్లంపర్రులో ప్రచారం నిర్వహిస్తున్న బడుగు అశోక్‌బాబు

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో మాత్రమే పేదలకు మేలు జరుగుతుందని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు బడుగు అశోక్‌బాబు అన్నారు. పాలకొల్లు మండలం ఉల్లంపర్రులో శనివారం ఆయన పార్టీ గ్రామ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత వేలాది కుటుంబాలకు మేలు జరిగిందన్నారు. మానవ వనరులను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేసిన సీఎం జగన్‌కి ప్రతి ఒక్కరూ అండగా నివాలని కోరారు. కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు పిట్టా రాజ్‌కుమార్, న్యాయవాది బావన సునీల్ వైఎస్సార్ సీపీ నాయకులు రావాడ సతీష్, కవురు రాంపండు, మిడతాని సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులను కలిసిన ఎంపీ అభ్యర్థి ఉమాబాల



పాలకొల్లులో న్యాయవాదులతో ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల శనివారం పాలకొల్లులోని బార్ అసోసియేషన్ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సీపీలో చురుగ్గా పనిచేయడంతో పాటు న్యాయవాదిగా తనను గుర్తించి సీఎం జగన్ నరసాపురం పార్లమెంట్ సీటు కేటాయించారని ఉమాబాల న్యాయవాదులకు వివరించారు. న్యాయవాదులంతా తనకు మద్దతిచ్చి గెలిపించాలని ఉమాబాల కోరారు. న్యాయవాదులు ఆర్‌వీ సూర్యనారాయణ, బి.సుందరరామమూర్తి, పిట్టా రాజ్‌కుమార్, ముమ్మిడివరపు ఆంజనేయులు, బి.శ్రీనివాసరావు, చెల్లెం యేసురత్నం, దొంగ సుబ్రహ్మణ్యం, ఆర్.దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ నాయకుల ప్రచారం



ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ నాయకులు

పాలకొల్లు సెంట్రల్: నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ, పార్లమెంటు అభ్యర్థులు గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి), గూడూరి ఉమాబాలలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ జిల్లా వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ బడుగు అశోక్ బాబు ఓటర్లను అభ్యర్థించారు. శనివారం పాలకొల్లు మండలంలోని ఉల్లంపర్రు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అశోక్‌బాబు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి ప్రతి పేదవాడికీ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలన్నా మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని అన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ పిట్టా రాజ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు రావాడ సతీష్, సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు సహకరించాలి

పెనుగొండ: ఎన్నికల సజావుగా సాగేందుకు స్నేహ పూర్వకవాతావరణం కల్పించి సహకరించాలని ఆచంట నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.స్వామి నాయుడు కోరారు. శుక్రవారం ఆచంటలో మాట్లాడుతూ ప్రచారం ముగియడంతో ఎక్కడా ర్యాలీలు, మైక్‌లతో ప్రచారంచేయడం, సామాజిక మాధ్యమాల్లో, టీవీల్లో, సినిమాహాళ్లలో ప్రచారాలకు తావు లేదన్నారు. వాహనాల అనుమతుల కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు అనుమతి తీసుకొన్న వాహనాల్లో కేవలం అభ్యర్థి మాత్రమే తిరగాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 144వ సెక్షన్ అమలు ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్లు, 200 మీటర్లు దూరంలో నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలన్నారు. ఓటర్ స్లిప్స్ పంపిణీలో ఎలాంటి ప్రచారం చేయరాదని హెచ్చరించారు. నియమావళి ఉల్లంఘించిన వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వమని, నేరుగా బైండోవర్ చేస్తామని స్పష్టం చేశారు.ఎన్నికల ఫలితాలకు సంబంధించి ముందస్తుగా రాజకీయ పార్టీలు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించరాదన్నారు. మార్చి 16 నుంచి జూన్ 6వ తేదీ వరకూ నియమావళి అమల్లో ఉంటుందన్నారు. పోలింగ్ కేంద్రంలో ఒక ఏజెంటుకు ఒక రిలీవర్ నియమించుకోవచ్చన్నారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. తగిన గుర్తింపు కార్డు ఉన్నవారికి మాత్రమే అనుమతినిస్తామన్నారు. ప్రతి ఓటరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ప్రజల దీవెనలతో విజయం సాధిస్తా

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)
- శివదేవునిచిక్కాల నుంచి దొడ్డిపట్ల వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ
- 15 గ్రామాల్లో 30 కిలోమీటర్లు సాగిన మోటార్ సైకిల్ ర్యాలీ



శివదేవునిచిక్కాలలో బులెట్‌బండిని నడుపుతూ ర్యాలీని ప్రారంభిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

పాలకొల్లు అర్బన్/యలమంచిలి: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తనకు విజయాన్ని చేకూరుస్తాయని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) స్పష్టం చేశారు. పాలకొల్లు మండలం శివదేవునిచిక్కాల నుంచి యలమంచిలి మండలం దొడ్డిపట్ల వరకు శనివారం భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బులెట్ బండి మీద కొంతదూరం ర్యాలీలో పాల్గొని అనంతరం ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ఓట్లు అభ్యర్థించారు.

శివదేవస్వామిని దర్శించుకున్న గుడాల గోపి.

ముందుగా శివదేవునిచిక్కాలలోని శ్రీ పార్వతీ సమేత శ్రీ శివదేవస్వామిని గుడాల గోపి దర్శించుకున్నారు. ర్యాలీలో వందలాది మంది వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేరింతలు కొడుతూ, జై జగన్, జై గోపన్న అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని శివదేవునిచిక్కాల నుంచి ప్రారంభమైన ర్యాలీ బల్లిపాడు, దగ్గులూరు, లంకలకోడేరు, భగ్గేశ్వరం, పూలపల్లి, పాలకొల్లు పట్టణం, లాకులు, గాంధీ బొమ్మల సెంటర్, మెయిన్‌రోడ్డు, యడ్లబజార్, యాళ్లవానిగరువు మీదుగా యలమంచిలి మండలం అడవిపాలెం, మేడపాడు, కట్టుపాలెం, సంగటరేవు, ఇలపకుర్రు, కుమ్మరిపాలెం మీదుగా దొడ్డిపట్ల వరకు సాగింది. ర్యాలీ సుమారు 15 గ్రామాల మీదుగా 30కిలోమీటర్ల ర్యాలీ నిర్వహించారు.

అడుగడుగునా స్వాగతం

గ్రామ ముఖ్య కూడళ్లలో గుడాల గోపి భారీ స్వాగతం పలికారు. పాలకొల్లు పట్టణంలోని శ్రీదేశాలమ్మగుడి వద్ద పట్టణ మాజీ కౌన్సిలర్ చందక ఉమాశైలజ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు దంపతులు స్వాగతం పలికి హారతులిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు మేకా శేషుబాబు, జడ్పీటీసీ నడపన గోవిందరాజుల నాయుడు, వైఎస్సార్ సీపీ చింతలపూడి పరిశీలకులు గుణ్ణం నాగబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, ఏఎంసీ మాజీ చైర్మన్ చెరుకూరి సత్యవర్మ (పండు రాజు), రాష్ట్ర కార్యదర్శి చిలువూరి కుమారదత్తాత్రేయవర్మ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, పార్టీ సీనియర్ నాయకులు అడబాల వెంకటరమణ, చేగొండి సూర్యప్రకాష్, మండల కన్వీనర్లు విప్పర్తి ప్రభాకరరావు, చందక సత్తిబాబు, పితాని చిన్న, పొత్తూరి బుచ్చిరాజు, ఎంమైఖేల్‌రాజు, వైస్ ఎంపీపీ పడవల సునీల్‌బాబు, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు కుంచిలపల్లి వినిస్టన్‌బాబు, సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స ఏసురాజు, హౌసింగ్, గవర కార్పొరేషన్ డైరెక్టర్లు పెదపాటి పెద్దిరాజు, బొడ్డేటి సూర్యనారాయణ, జేసీఎస్ కన్వీనర్‌లు మోర్త గిరీష్, రెడ్డి మాసు నాగేంద్ర, గుమ్మాపు సూర్యవరప్రసాద్, తండా ఇస్సాక్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



శివదేవునిచిక్కాలలో అవ్వను ఆప్యాయంగా పలుకరించి ఆశీస్సులు తీసుకుంటున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



పాలకొల్లు నియోజకవర్గంలో నిర్వహించిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు



దొడ్డిపట్లలో ప్రజలకు నమస్కరిస్తున్న పాలకొల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు

అమ్మవారికి వెండి కిరీటం సమర్పణ



వెంకమ్మ అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

యలమంచిలి: మేడపాడు గ్రామ దేవత వెంకమ్మ అమ్మవారికి దాతలు శనివారం వెండి కిరీటం సమర్పించారు. గ్రామానికి చెందిన కొప్పిశెట్టి మాణిక్యాలరావు, సీతామహాలక్ష్మి దంపతుల కుమారులు సుబ్రహ్మణ్యం-వెంకటలక్ష్మీ, విజయ ప్రకాష్-లక్ష్మీదేవి దంపతులు సుమారు రూ.1.20 లక్షలు విలువైన కిలో వెండి కిరీటాన్ని సమర్పించారు. ఆలయ అర్చకులు తోట సర్వేశ్వరరావు అమ్మవారికి కిరీటాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎన్నికల సంఘం నియమ నిబంధనలు పాటించాలి

భీమవరం(ప్రకాశం చౌక్): కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నరసాపురం పార్లమెంటు నియోజవర్గనికి పోటీలో ఉన్న 21 మంది అభ్యర్థుల ప్రచారాలకు సంబంధించి వ్యయాల రిజిస్టర్లను నరసాపురం పార్లమెంటు వ్యయ పరిశీలకులు పియూష్ శుక్లా శనివారం క్షుణంగా పరిశీలన చేసి, పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల సంఘం నియమ నిబంధలను అనుసరించి అభ్యర్థుల పార్టీ ప్రచారాల ఖర్చులు ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి రూపాయని ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలని అన్నారు.

ముగిసిన ప్రచారపర్వం

గెలుపు ధీమాలో వైఎస్సార్ సీపీ



తూర్పుపాలెంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజుకు మద్దతు పలుకుతున్న ఆచంట కాపుల పాలెం గ్రామస్థులు

పెనుగొండ: సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. నెలరోజులకు పైగా రణగణ ధ్వనులతో నిండిపోయిన గ్రామాలు శనివారం సాయంత్రం నుంచి ప్రశాంతంగా ఉన్నాయి. వైఎస్సార్ సీపీ, కూటమిలు జోరుగా ప్రచారం నిర్వహించగా, జై భారత్, బీఎస్పీ పార్టీలు మేమూ పోటీలో ఉన్నామంటూ ప్రచారాన్ని కొనసాగించారు వైఎస్సార్ సీపీ ఆచంట నియోజకవర్గ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహించడంతో ముందంజలో ఉన్నారు. కార్యకర్తలో గెలుపు ధీమా ఉత్సాహాన్ని నింపింది. ఐదేళ్ల పాలనలో మాజీ మంత్రిశ్రీరంగనాథరాజు నియోజకవర్గంలోని ప్రతి గడపకూ మూడుసార్లుకు పైగా వెళ్లడంతో ఎన్నికల ప్రచారం సులువుగా మారింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాలతో సంక్షేమ పథకాలు లబ్ధి వివరించడానికి ఒక పర్యాయం, గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంతో రెండవ సారి, సీఎం జగనే మా నమ్మకం కార్యక్రమంతో మూడో సారి నియోజకవర్గం మొత్తం ప్రతి గడపకూ వెళ్లి పథకాలు వివరించారు. ఎన్నికలో ప్రచారంలో మరోసారి ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. కూటమి పార్టీ ప్రచారంలో ఢీలా పడింది. ఆపత్కాలంలో ఎక్కడా ఆయా పార్టీల నాయకులు ప్రజల వద్దకు రాకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో కరోనా సమయంలో ఎక్కడ ఉన్నారంటూ పలువురు ప్రశ్నించడం గమనార్హం. శ్రీరంగనాథరాజు సొంత ఖర్చులతో అండగా ఉండడం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలుతో ఆచంటలో వైఎస్సార్‌సీపీ గెలుపు సునాయాసంగా మారిందంటూ కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా ఉన్నారు.

శ్రీరంగనాథరాజుకు మద్దతు పలికిన కాపులపాలెం

కమ్యూనిటీ భవన నిర్మాణాలకు సహకరించిన మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు ఆచంట మండలం కాపుల పాలెం గ్రామస్తులు మద్దతు పలికారు. శనివారం తూర్పుపాలెంలోని కార్యాలయంలో కలిసి విజయానికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

చంద్రబాబును నమ్మితే మోసపోవడం ఖాయం



పెదమల్లంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పరిశీలకుడు కృష్ణ శ్రీనివాస్

పెనుగొండ: ప్రజలు చంద్రబాబును నమ్మితే మోసపోతారని, ఇచ్చిన మాటకు కట్టుబడి సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ ఆచంట నియోజక వర్గ ఎన్నికల పరిశీలకుడు దిరిశాల కృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆచంట మండలం పెదమల్లంలో పార్లమెంటు అభ్యర్థి గూడూరి ఉమాబాల, అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు రాజకీయ జీవిత చరిత్రలో ఏనాడూ ఇచ్చిన మాటకు కట్టుబడి నిలబడలేదన్నారు. సూపర్ సిక్స్ అంటూ ప్రలోభ పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారన్నారు. ఏ మాత్రం ఆదమరిచినా మోసపోవడం ఖాయమన్నారు. ఆచంట నియోజకవర్గంలో సొంత నిధులతో ప్రజలకు అండగా నిలిచిన శ్రీరంగనాథరాజు, ఉమాబాలలకు ఓట్లు వేసి గెలిపించి, సీఎం జగన్‌ను మరోసారి అందలం ఎక్కించాలని కోరారు. కార్యక్రమంలో పెదమల్లం సర్పంచ్ దిరిశాల విజయలక్ష్మి, ఏఎంసీ డైరక్టరు కొండేటి భవానీ ప్రసాద్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరంగనాథరాజుకు మద్దతు ఇవ్వాలి



పెనుగొండ 13 వ వార్డులో ప్రచారం చేస్తున్న నాయకులు



పెనుగొండలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు గోవర్ధన

పెనుగొండ: కరోనా వంటి ఆపత్కాలంలో పెనుగొండ ప్రజలకు సొంత ఖర్చులతో పాటు, ప్రభుత్వ పరంగానూ ఆదుకున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు మద్దతుగా నిలవాలని పెనుగొండ జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన రామయ్య విజ్ఞప్తి చేశారు. శనివారం పెనుగొండ, చెరుకువాడల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. కరోనా సమయంలో ఇతర పార్టీల నాయకులు ఇంటికే పరిమితం అయితే, వయస్సు సైతం లెక్క చేయకుండా పెనుగొండను మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు నిత్య పర్యవేక్షించారన్నారు. అంతేగాకుండా సుమారు రూ.60 లక్షలతో నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అండగా నిలిచారన్నారు. గ్రామీణ ప్రాంతమైన పెనుగొండలో క్వారంటైన్ సెంటర్ ఏర్పాటు చేసి బాధితులకు మేలు చేశారన్నారు. ఆపదలో ఆదుకొన్న శ్రీరంగనాథరాజుకు ప్రతి ఒక్కరూ అండగా నిలిచి విజయాన్ని అందించాలని కోరారు. పెనుగొండ, ఆచంట మండలాల్లో కార్యకర్తలు నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు.

ఓటుతో టీడీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి



పెనుమదంలో ర్యాలీ నిర్వహిస్తున్న సొసైటీ చైర్మన్ కొర్రపాటి వీరాస్వామి



జిన్నూరులో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి

పోడూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై టీడీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలంతా ఓటుతో తిప్పికొట్టాలని పెనుమదం సొసైటీ చైర్మన్ కొర్రపాటి వీరాస్వామి పిలుపునిచ్చారు. పెనుమదం గ్రామంలో శనివారం ఆయన ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైఎస్సార్ సీపీ ప్రభుత్వంపై టీడీపీ అసత్యాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఎన్నికల్లో 2 ఓట్లను సీలింగ్‌ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గోపిని పాలకొల్లు ఎమ్మెల్యేగా, గూడూరి ఉమాబాలను నరసాపురం ఎంపీగా భారీమెజార్టీతో గెలిపించాలని వీరాస్వామి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చుట్టుగుల్ల ఆంజనేయులు, కొల్లి వెంకట్రావు, అల్లు మురళి, పాటంశెట్టి నాగరాజు, నేలపాటి రాజబాబు, పడమటి నాగబాబు, అల్లు రవి, వస్కా శ్రీను, గూడూరి రాము, తణుకుల రత్నంరాజు తదితరులు పాల్గొన్నారు.

జిన్నూరులో...

జిన్నూరు పెదపేటలో శనివారం సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో 2 ఓట్లను సీలింగ్ ఫ్యాన్ గుర్తుపై వేసి సీఎం జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామకమిటీ అధ్యక్షుడు భూపతిరాజు సూర్పరాజు, కాటం రామదాసు, గోగులమండ విజయాదేవి, మీసాల దాన వెంకట నర్సింహులు, నిర్మలకుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదలంటే చంద్రబాబుకు కడుపుమంట

పాలకొల్లు అర్బన్: పేదలంటే చంద్రబాబుకి కడుపుమంటని, అందుకే వైఎస్సార్ చేయూత, రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యాదీవెన సొమ్ములు వారి ఖాతాల్లో జమకాకుండా అడ్డుకుంటున్నారని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు డా.చీకటిమిల్లి మంగరాజు విమర్శించారు. పాలకొల్లు హౌసింగ్‌బోర్డులో గల మాలమహానాడు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యేలా బటన్‌లు నొక్కితే హైకోర్టులో కేసు వేసి నిలుపుదల చేశారని మండిపడ్డారు. ఈ ఎన్నికల తరువాత టీడీపీ, జనసేన పార్టీలు ఖాళీ అయిపోతాయని మంగరాజు జోష్యం చెప్పారు.

కనుల పండువగా రథోత్సవం

నరసాపురం రూరల్: శ్రీఆదికేశవ ఎంబేరు మనార్ స్వామివారి వర్ష తిరునక్షత్ర ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి నరసాపురం పట్టణంలో రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకు వచ్చి రథంలో ఉంచారు. ఆలయం నుంచి ఉత్సవ విగ్రహాలను తీసుకు వచ్చే కార్యక్రమంలో స్థానాచార్యులు కె.వెంకటాచార్యులు, అధ్యాపకస్వామి ముడుంబై మోహన నర్సింహాచార్యులు అర్చక స్వాములు సుదర్శనం శేషాచార్యులు, పెద్దింటి మోహన రామాచార్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రథోత్సవాన్ని ఆలయ ఫైండర్‌ట్రస్టీ పుప్పాల ఆదినారాయణ, పుప్పాల వెంకట కృష్ణారావుల కుటుంబ సభ్యులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథాన్ని ముందుకు లాగేందుకు పోటీపడ్డారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ ఫౌండర్ ట్రస్టీల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోలింగ్ స్టేషన్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు



మార్టేరులో ఎన్నికలకు సిద్ధం చేసిన బాసంతీదేవి జెడ్పీ ఉన్నత పాఠశాలల పోలింగ్ స్టేషన్



నెగ్గిపూడిలో శ్రీవేణుగోపాల ఉన్నత పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన దృశ్యం

పెనుమంట్ర: ఈనెల 13న జరగనున్న ఎన్నికలకు సంబంధించి పెనుమంట్ర మండలంలో అన్ని గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఏఆర్‌ఓ, తహసీల్దార్ కోట లక్ష్మీకల్యాణి తెలిపారు. మండలంలో 18 గ్రామ పంచాయతీలకు గానూ 53 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. మండలంలో 48,494 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనుండగా అందులో 24,851 మంది మహిళలు, 23,643 మంది పురుషులు ఉన్నారు. మండలంలోని చిన్నపాటి గ్రామమైన కొయ్యేటిపాడులో ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయగా, అతిపెద్ద గ్రామమైన పెనుమంట్రలో 7, మార్టేరులో 6, నెగ్గిపూడిలో 5, పాలమూరులో 5, మాముడూరులో 4 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. మిగిలిన గ్రామాలలో రెండునుంచి మూడు పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. గతంలో శిథిలావస్థకు చేరిన ఈపోలింగ్ బూత్‌లు జగనన్న ప్రభుత్వం వచ్చాక నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలు అన్నింటిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతో ఎన్నికల సందర్భంగా ఈ పోలింగ్ బూత్‌ల వద్ద ప్రశాంత వాతావరణంలో సర్వాంగ సుందరంగా దర్శనమిస్తున్నాయి. దీంతో ప్రతి గ్రామంలో పోలింగ్ బూత్‌ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.